జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం | 01 | జూలై | 2025 | పేజీలు: 11

## బాలల బంగారు భవిష్యత్తుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

2





# ఫరూక్ నగర్ అభివృద్ధికి కృషి



షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

14వ వార్డులో కాంగ్రెస్ యువనేత అందెమోహన్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రూ. 1 కోటి 20 లక్షలతో సిసి రోడ్డులకు శంకుస్థాపన

కమ్యూనిటీ భవనానికి పూజలు

**నందిగామ, జూన్ 30(ప్రజాజ్యోతి):** ఫరూక్ నగర్ ప్రాంత మౌలిక అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం ఫరూక్ నగర్ కేంద్రంలోని 14 వ వార్డులో స్థానిక నేత అందేమోహన్ ఆధ్వర్యంలో ..మిగతా 2లో





## పోచమ్మ తల్లి దీవెనతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

ఘనంగా పోచమ్మ ఆలయ మొదటి వార్షికోత్సవం

**చేవెళ్ల జూన్ 30(ప్రజా జ్యోతి):** పోచమ్మ తల్లి దీవెనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలో చంద్ర రెడ్డి నగర్ కాలనీలో పోచమ్మ తల్లి ఆలయ మొదటి వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఆలయ నిర్మాణదాత చేవెళ్ల పిఏసిఎస్ ..మిగతా 2లో

## పెన్షన్ లైన్ బస్తివాసులకు ట్రాఫిక్ పోలీసులు సహకరించండి



**తిరుమలగిరి జూన్ 30 (ప్రజా జ్యోతి):** బోయినపల్లి పోలీస్ స్టేషన్ చౌరస్తాలో స్థానిక పెన్షన్ లైన్ కు వెళ్లే బస్తీవాసులకు ఇబ్బందులు కలుగకుండా బాలానగర్ నుండి బోయినపల్లి వెళ్లేదారిలో ఎడమ వైపు ఉచిత రోడ్డు సౌకర్యాన్ని మూసివేసి పూర్తిస్థాయిలో సిగ్నల్ వ్యవస్థను 4వైపులా పనిచేసేలా కృషిచేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు ను సోమవారం ఫోన్లో కోరారు. ఎన్నో ..మిగతా 2లో

## తాండూర్ సెంట్రల్ చర్చ్ లే లీడర్‌కు ఘన సన్మానం

**క్రైస్తవ సమాజం కోసం అండగా ఉంటా**

**లే లీడర్ ఏసుదాస్**



**తాండూర్ జూన్ 30 ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని మెథడిస్ట్ సెంట్రల్ చర్చ్ లే లీడర్ గా ఎన్నికైన ఏసుదాస్ ను కర్ణాటక రాష్ట్రం కిష్టాపూర్ గ్రామస్తులు చర్చి సంఘ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపైన నమ్మకంతో తాండూరు జిల్లా పరిధిలోని పలు చర్చిలకు చెందిన డెలికెట్స్ తనను లే లీడర్ ఎన్నుకుని మరింతగా బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞలు చెప్పారు. మెథడిస్ట్ చర్చి అభివృద్ధి కోసం తన వంతు సహకారం ఎల్లపుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ గ్రామానికి చెందిన సంఘ పెద్దలు ఏసుదాస్, దేవేందర్, కృష్ణ భాస్కర్, హరిసింగ్,బల్ బీమ్ రవి, రాజు, కుమార్ అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి దీవెనతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి...

చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని సూచించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండి రాష్ట్రమంతా సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని పోచమ్మ తల్లిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా,మోహన్ రెడ్డి, భీమయ్య, నర్సింలు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, చేవెళ్ల ఉప సర్పంచ్ గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, కుమార్, శంకరన్న, గుడిపల్లి పెంట రెడ్డి, దామోదర్ రెడ్డి, అంజిరెడ్డి శేఖర్ రెడ్డి, ప్రవీణ్, యాదయ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.

## పెన్షన్ లైన్ బస్తివాసులకు ట్రాఫిక్ పోలీసులు సహకరించండి

మొదటి పేజీ తరువాయి...

సంవత్సరాలుగా ఎంతో మంది స్థానిక పెన్షన్ లైన్ బస్తి వాసులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని దీంతో వారు చాలా దూరం వెళ్లి యూటర్న్ లు తీసుకోవాల్సిన సందర్భంలో ఉద్యోగాలకు,పాఠశాలలకు వెళ్లే ప్రజలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానికులు ఎమ్మెల్యేకు తెలిపారు.ఈ విషయమై స్థానిక ట్రాఫిక్ పోలీసులు బస్తీ ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని సిగ్నల్ పాయింట్ వద్ద తమ బస్తీకి సిగ్నల్ పాయింట్ ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యేను కోరారు.స్థానిక బస్తివాసుల సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సంబంధిత ట్రాఫిక్ ఎసిపి ని కోరారు.చాలాసేపు ఎసిపి తో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ దేవిదాస్ తో సమస్య వివరించారు.ఉన్నతాదికారుల ఆదేశాల అనంతరం సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎస్ఐ తెలపడంతో ఎమ్మెల్యే ట్రాఫిక్ పోలీసులకు 48గంటల సమయం ఇచ్చారు.అప్పటికి బస్తి వాసుల సమస్య పరిష్కారం కానట్లయితే ప్రజల సమస్యను పరిష్కరించడానికి తాను రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తానని ఎమ్మెల్యే ఎస్సై కి తెలిపారు.ఆయన వెంట బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్,నాయకులు ముప్పిడి మధుకర్,సంతోష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# ఫరూక్ నగర్ అభివృద్ధికి కృషి

మొదటి పేజీ తరువాయి...

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 90 లక్షల రూపాయలతో ఫరూక్ నగర్ మెయిన్ రోడ్డు టు సిసి రోడ్డు గా వేసే క్రమంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మరో మూడు చోట్ల సుమారు 30 లక్షల రూపాయలతో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. ఈ ప్రాంత అభివృద్ధి కోసం యువ నాయకుడు అందే మోహన్ ఎల్లవేళలా కృషి చేస్తూ ప్రజలకు అండగా





నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలో నెలకొన్న అనేక సమస్యలు మౌలిక సదుపాయాల విషయంలో ఎప్పటికప్పుడు తన దృష్టికి అందేమోహన్ తీసుకురావడం అభినందనీయమని తెలిపారు. ప్రజల తరఫున వారికి అవసరమైన మౌలిక సదుపాయాల రూపకల్పన విషయంలో ఎప్పటికప్పుడు తనతో చర్చించి అభివృద్ధికి సహకరించడం పట్ల అభినందించారు. షాద్ నగర్ పట్టణంలో ఫరూక్ నగర్ ప్రాంత అభివృద్ధిని కూడా పట్టణంతో సమానంగా ముందుకు తీసుకువెళ్తామని అవసరమైన వార్డులకు అన్నిటికీ సరైన నిధులు ఇస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ తదితరులను అందేమోహన్ పెద్ద ఎత్తున సన్మానించారు. తన ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున వార్డు ప్రజల తరఫున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కమిషనర్ సునీత రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, చెంది తిరుపతిరెడ్డి, జమ్రుద్ ఖాన్, ముబారక్ ఖాన్, మొహమ్మద్ ఇబ్రహీం, పురుషోత్తం రెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్, గంగ్రతి బాలరాజు గౌడ్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలల బంగారు భవిష్యత్తుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**అధికారులను ఆదేశించిన**

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, జూన్30(ప్రజా జ్యోతి):** బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జులై మాసంలో నిర్వహించే ప్రత్యేక ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో అక్రమ రవాణాకు గురవుతున్న, తప్పిపోయిన పిల్లలను గుర్తించే దిశగా సంబంధిత శాఖల అధికారులు అందరూ భాగస్వాములై పనిచేయాలన్నారు. బాల కార్మికుల నిర్మూలనకు సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ తెలిపారు. బాలల పరిరక్షణ, సర్వతో ముఖాభివృద్ధికి అధికారులు తమ తోడ్పాటును అందించాలని కలెక్టర్ తెలిపారు. తప్పిపోయిన పిల్లందరినీ గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడమే కాకుండా ఉపాధి అవకాశాల నిమిత్తం వృత్తి కోర్సులలో శిక్షణకై సన్నద్ధులను




చేయాలని కలెక్టర్ సూచించారు. మతిస్థిమితం లోపం ఉన్న వారిని పునరావాస కేంద్రాలలో ఆశ్రయం కల్పించి మానసిక వైద్యుల ద్వారా పరీక్షలను నిర్వహించి వైద్య సేవలు అందించాలని ఆయన తెలిపారు. బాల బాలికలను పనుల్లో పెట్టుకోవడం చట్ట రిత్యా నేరమనే విషయాన్ని యాజమానులకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, డిడబ్లుఓ కృష్ణవేణి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వెంకటేశం, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ వాల్యా నాయక్, అడిషనల్ ఎస్పీ (డిటిసి) మురళీధర్, డిసిపిఓ శ్రీకాంత్, బాలల పరిరక్షణ, చైల్డ్ లైన్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతిదులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

**ప్రజా ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించాలి**

**కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 30(ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 185 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ భూ సమస్య లు, పెన్షన్



లకు సంబంధించి ఫిర్యాదులు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటిక ప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరిం చాలని కలెక్టర్అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ అంటే వృత్తి బాధ్యతలు నుండి వైదొలిగి ప్రవృత్తి మార్గం వైపు పయనిస్తూ విశ్రాంతి పొందడమే కానీ వ్యక్తి నుంచి కాదు

**కుల్కచర్ల మండలం జూన్ 30 ప్రజా జ్యోతి**

కుల్కచర్ల మండలం ముజాహిద్పూర్ గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు సార్ రిటర్మెంట్ కావడం జరిగింది ఈ కార్యక్రమానికి పడేగల్ల ఆనంద్ పాల్గొనడం జరిగింది ఆయన మాట్లాడుతూ గవర్నమెంట్ ఎంప్లాయ్ కి అపార్టైంటు అయిన తర్వాత రిటైర్మెంట్ అనేది ఉంటుంది కాబట్టి రిటర్మెంట్ కావడం తప్పదని ఆయన అన్నారు విద్యార్థిని విద్యార్థులను జోనల్ లెవెల్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్లో పాల్గొనడానికి ట్రై చేసినటువంటి సార్ కు ధన్యవాదాలు తెలుపడం జరిగింది స్కూల్ విద్యార్థులకు మీ సేవలు




అందించారని ఆయన అన్నారు అన్నారుఒక గవర్నమెంట్ ఎంప్లాయ్ కి ఉద్యోగరీత్యా కుటుంబ సభ్యులకు సమయం కూడా సరైన సమయం ఇవ్వడం జరగదు కాబట్టి రిటర్మెంట్ తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి ఉండడానికి సమయం దొరుకుతదని సభ ముఖంగా తెలియజేయడం జరిగింది వెంకటేశ్వర్లు సార్లు మాట్లాడుతూ ముజాహిద్పూర్ గ్రామంలో ఉద్యోగం చేయడం నా అదృష్టమని గ్రామస్తులు ఊరు పెద్దల సహకారం ఎంతో ఉందని అన్నారు అపార్టైంటు ఊరిని రిటైర్మెంట్ ఊర్ని మర్చిపోమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పరిగి జెడ్పిహెచ్ఎస్ ఫిజికల్ డైరెక్ట్ కాజా సార్ ఉమెన్ రైట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ఎస్ హుస్సేన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# భూతగాదాల్లో ఓ వ్యక్తి మృతి..

**దౌల్తాబాద్ జూన్, 30 (ప్రజాజ్యోతి):** భూతగాదాల్లో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన వికారా బాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలో చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దౌల్తాబాద్ మండలంలోని బండివాడ తాండ గ్రామానికి చెందిన చౌహాన్ బాబు నాయక్,హనుమా నాయక్ తాండకు చెందిన ధనావత్ విజయ్ నాయక్ మధ్య గత కొన్నేళ్లుగా భూ తగాదాలు కొనసాగుతు న్నాయి. ఈ నేపథ్యంలో పంట పొలాలకు వెళ్లే దారి విషయంలో మరో మారు ఇరు కుటుంబాల మధ్య గొడవ జరగగా.. చౌహాన్ బాబు కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలయ్యాయి. ఇట్టి ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు




అనంతరం తమ తాండకు వెళుతున్న క్రమంలో, కాపుగాసి పథకం ప్రకారం ప్రత్యర్థులైన విజయ్ నాయక్,కుటుంబ సభ్యులతో కలిసి చౌహాన్ బాబు నాయక్ కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడ్డారు. ఇట్టి దాడిలో తీవ్రంగా గాయపడిన వెంకట్ నాయక్ నుమెరుగైన వైద్య నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మృతి చెందాడు. చౌహాన్ బాబు నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

**ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని మాజీ జెడ్పీటిసి సిద్దిరాల శ్రీనివాస్ పేర్కొన్నారు.**



**యాలాల్ జూన్ 30 ప్రజా జ్యోతి** సోమవారం యాలాల్ మండల్ అక్కంపల్లి హెచ్ఎం హనుమప్ప పదవీ విరమణ కార్యక్రమానిఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు పాల్గొని మాట్లాడుతూ....35 సంవత్స రాల ఉద్యోగ కాలంలో మచ్చలేని ఉపాధ్యాయునిగా , హెచ్ఎం గాహనుమప్ప పనిచేశారన్నారు. ఒక ఉపాధ్యాయుడు నుంచి హెచ్ఎం వరకు విద్యార్థులకు చక్కని విద్య అందిం చడమే కాకుండా వారి భవిష్యత్తుతో బంగారు బాటలు వేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు, మండల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు,స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో మిగిలిన పోస్టులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

**డీఈఓ రేణుక దేవి**



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 30(ప్రజా జ్యోతి):** కేజీబీవీ లో మిగిలిన పోస్టులకు మెరిట్ ఆధారంగా ఈనెల 3న సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించడం జరుగుతుందని అధికారి రేణుకదేవి తెలిపారు. వికారాబాద్ జిల్లా యందు గల కెజిబివి లలో మిగిలిన (12) ఖాళీలు స్పెషల్ ఆఫీసర్, పీజీసిఆర్టి, సిఆర్టి, పిఈటి పోస్టులను భర్తీ చేయుటకు రాష్ట్ర పథక సంచాలకులు సమగ్ర శిక్ష, తెలంగాణ, హైదరాబాద్ ఆదేశానుసారం 2022 - 23 విద్యా సంవత్సరంలో నిర్వహించిన పరీక్ష మెరిట్ లిస్టులోని అభ్యర్థులను రోస్టర్ కం మెరిట్ ఆధారంగా 1:3 నిష్పత్తి ప్రకారము డీఈవో కార్యాలయం నందు గల నోటీసు బోర్డులో మెరిట్ లిస్ట్ పొందుపరచడం జరిగిందన్నారు. లిస్టులో ఉన్న అభ్యర్థులు మాత్రమే తేదీ: 03.07.2025 నాడు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిమిత్తము జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయములో ఉదయం 11 గంటలకు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికేట్స్, రెండు సెట్ల జిరాక్స్ పత్రాలతో పాటు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బషీరాబాద్ మండల అధ్యక్షుడు రేసులో

# పట్లోళ్ల రాజా వర్ధన్ రెడ్డి





బషీరాబాద్ జూన్ 30 ప్రజా జ్యోతి వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి నాకు అవకాశం ఇవ్వాలని జీవన్గి గ్రామానికి చెందిన పట్లోళ్ల రాజ వర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బషీరాబాద్ మండల కేంద్రం రైస్ మిల్ దగ్గర సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశంలో నిర్వహించడం జరిగింది ఇట్టి సమావేశంలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీకి కష్టపడ్డ వాళ్ళు మండల పార్టీ అధ్యక్షులకు, ఇతర పదవులకు అప్లికేషన్ చేసుకోవాలని తెలిపారు. అందుకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మాజీ యూత్ ప్రెసిడెంట్ పట్లోళ్ల రాజ వర్ధన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని అధ్యక్ష పదవి రేసులో నేను కూడా ఉన్నానని వారు మీడియా కు వివరించారు. నాకు ఓటు హక్కు వచ్చినప్పటి నుంచి నేను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశాను. మా కుటుంబం నుంచి పట్లోళ్ల వీరారెడ్డి మా అన్న 2009లో కాంగ్రెస్ పార్టీ నుంచి సొసైటీ డైరెక్టర్గా గెలుపొందారు. మా అమ్మ పద్మమ్మ కాంగ్రెస్ పార్టీ నుంచి 2014 సర్పంచ్ గెలిచారు. నాకు 2017 నుంచి 2024 వరకు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ ఇవ్వడం జరిగిందని అన్నారు. యూత్ ప్రెసిడెంట్ గా పనిచేసిన అనుభవం ప్రధానంగా మండలానికి చెందిన యువతను ఏకతాటిగా నడిపి ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి గెలుపు పాటు విజయానికి నిర్వీరముగా కృషి చేయడం జరుగుతుందన్నారు. మండలంలో పాత కొత్త అని సీనియర్ జూనియర్లని తేడా లేకుండా పార్టీ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేస్తామని అన్నారు. నామినేటెడ్ పదవులు పది సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీకి ఎదిరించి ఉన్న కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన వారికే ముందు అవకాశం ఇవ్వాలని అన్నారు.నేను మా కుటుంబము కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేస్తున్నామని అన్నారు. అందుకే స్థానిక ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, ఫైనాన్స్ కమిషనర్ రమేష్ మహారాజ్ మా సేవలను గుర్తించి బషీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా అవకాశం ఇచ్చి పార్టీకి ఇంకా సేవ చేసే భాగ్యాన్ని కల్పిస్తారని నేను కూడా మండల అధ్యక్షుడిగా నియమిస్తే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అతి తొందరలో జరిగే స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కార్యకర్తలతో కలిసి పని చేస్తానని అన్నారు. ఈరోజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పదవికి పట్లోళ్ల రాజా వర్ధన్ రెడ్డి మండల్ మాజీ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన బయోడేటా నామినేషన్ పార్టీకి పనిచేసిన వివరాలన్నీ ఫోటోలతో సహా పరిశీలనకు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షుడు వినోద్ రెడ్డి, ఫైనాన్స్ కమిషనర్ నెంబర్ రమేష్ మహారాజ్, అధికార ప్రతినిధి నరేందర్ వారికి దరఖాస్తు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు కనకాచారి ఉద్యోగ విరమణ కార్యక్రమం



పరిగి, జూన్ 30 (ప్రజాజ్యోతి) : వికారాబాద్ జిల్లా పరిగి మండలం ఎస్టియు టిఎస్ సీనియర్ నాయకులు కనకాచారి ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు ఉద్యోగ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఎస్టియుటిఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీ.జి.సదానందం గౌడ్ మాట్లాడుతూ కనకాచారి ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు వారు తమ ఉద్యోగం పట్ల నిబద్ధత, వారి సేవలను కొనియాడారు. అనంతరం కనకాచారి ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు పూలమాలలతో శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి యం.డి షఫీ, రాష్ట్ర నాయకులు బసిరెడ్డి, పవన్ కుమార్, శ్రీనివాస్ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మండల బాద్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృత్యుంజయ స్వామి దంపతులకు ఘన సన్మానం

**ఉద్యోగి కాలం పరిమితి పూర్తి అయితే రిటైర్మెంట్ తప్పనిసరి**

**మృత్యుంజయ స్వామి దంపతులను సన్మానించిన ఎమ్మెల్యే**



తాండూర్ జూన్ 30 ప్రజా జ్యోతి :- తాండూర్ మండలం జినుగుర్తి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మృత్యుంజయ స్వామి పదవి విరమణ పొందిన సందర్భంగా పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాండూర్, పెద్దేముల్, బషీరాబాద్, యాలాల మండలాలకు చెందిన వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. తాండూర్ పి ఆర్ టి యు అధ్యక్షుడు జొన్నల వినోద్,ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి,పలువురు సీనియర్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా సేవలు అందించి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి ఆదర్శవంతంగా నిలిచారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్, ఉపాధ్యాయులు నాగప్ప, జయపాల్ రెడ్డి, కిష్టప్ప మనోహర్, నర్సిరెడ్డి, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిజాయితీగా ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తే జీవితంలో సంతోషాన్ని కలిగిస్తుంది

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**





వికారాబాద్ ప్రతినిధి, జూన్ 30(ప్రజా జ్యోతి): ప్రభుత్వ ఉద్యోగి నిజాయితీగా ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తే జీవితంలో ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు పదవీ విరమణ పొందుతున్న జిల్లా ఆరోగ్య వైద్య అధికారి వెంకటరవణ, కుల్కచెర్ల తహసీల్దార్ మురళి ధర్ లకు పదవీ విరమణ ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఉద్యోగ నిర్వహణలో బాధ్యత గా పనిచేయడం, ఉద్యోగములో పదవి విరమణ తప్పనిసరి అని, అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయడం అదృష్టంమని అన్నారు. ఉద్యోగ బాధ్యతలో భాగంగా మన సర్వీసులో నిబద్ధతతో పనిచేసి ఉన్నతాధికారుల మన్ననలు పొందడం పదవీ విరమణ సమయంలో ఎంతో సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. జిల్లాలో మీరు అందించిన సేవలను పరిగణలోకి తీసుకొని అవసరమైన సమయంలో మీ సేవలను తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. పదవి విరమణ అనంతరం తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో గడపాలని అదేవిధంగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆసక్తి ఉన్న కార్యక్రమాలలో ముందుకు సాగాలని కలెక్టర్ కోరారు. వారికీ శాలువాలతో సన్మానం చేసి బహుమతులు అందజేశారు. పదవీ విరమణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఉద్యాన వన శాఖ అధికారి మహమ్మద్ సత్తార్, ఎ ఓ ఫరహీన బేగం, నెమత్ హాలీ, సూపరింటెండెంట్లు, వివిధ శాఖల అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొని ఘనంగా సత్కరించారు.

## పౌర హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి



కొడంగల్ జూన్ 30 ప్రజా జ్యోతి న్యూస్ పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని పంచాయతీ కార్యదర్శి కొండన్న, వార్డెన్ హనుమంత్ రెడ్డి, ఆర్ఐ రాఘవేందర్ లు అన్నారు, సోమవారం మండల పరిధిలోని హుస్నేన్ పూర్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామస్తులకు అధికారులు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులందరికీ సమానహక్కులు కల్పించిందన్నారు, ప్రజలు పౌరహక్కులపై అవగాహన కలిగి ఉన్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు, కుల వివక్ష లేకుండా గ్రామంలో అందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు, అంటరానితనం అమానుషమైన చర్యలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు, హక్కులకు ఎలాంటి భంగం కలిగిన చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు,అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 సంవత్సరాలు దాటిన తరువాతే వివాహాలు జరిపించాలని, నిబంధనలకు విరుద్ధంగా వివాహాలు జరిపించాలని చూస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. 2006 బాల్యవివాహాల నిషేధ చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# 72 గంటల కాలేజీల బంద్ విజయవంతం చేయండి

**పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పట్నం శ్రీనివాస్**

**ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ను వెంటనే విడుదల చేయాలి**

**పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్**

**చేవెళ్ల జూన్ 30(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు వెంటనే విడుదల చేయాలని పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పట్నం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ పిడిఎస్ యు (ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం) పిలుపులో భాగంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ విడుదలకై 72 గంటల ఇంజనీరింగ్ డిగ్రీ పీజీ ప్రొఫెషనల్ కాలేజీ ల బందును విజయవంతం చేయాలని స్థానిక వివేకనంద డిగ్రీ కళాశాల వద్ద విద్యార్థులతో కలిసి పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కమిటీ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు పట్నం శ్రీనివాస్ చిన్న ప్రధాన కార్యదర్శి ఖానపురం రాజేష్




మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జులై 2, 3, 4 తేదీలలో జరగబోయే 72 గంటల కాలేజీల బంద్ ను విజయవంతం చేయాలన్నారు. 2024- 25 సంవత్సరానికి ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు సుమారు 7200 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న అరకోరా నిధులు కేటాయించడం తప్ప వాటిని విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఇవ్వడంలో విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్లు రాక విద్యార్థులు స్వయంగా చెల్లించే స్తోమత లేక, తీవ్రమైన ఇబ్బందికి గురవుతున్నారని ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాసి ర్యాంకులు సంపాదించి సర్టిఫికెట్లు తమ దగ్గర లేకపోవడంతో ఉన్నత విద్యలకు దూరమవుతున్నారని తెలిపారు. ఫైనల్ ఇయర్ పాస్ అయి ఉన్నత విద్య చదువుకోవాలంటే ఫీజు రియంబర్స్మెంట్ రాక ప్రైవేటు యజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వక పేద ,బడుగు ,బలహీన వర్గాల విద్యార్థులు చదువులకు దూరమయ్యే అవకాశం ఉందని అన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని, డొనేషన్లు తీసుకుంటున్న ఇంజనీరింగ్ కాలేజీలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని, ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే ప్రభుత్వ కుట్రను వ్యతిరేకించాలని విద్యార్థులందరూ ఈ జూలై 2,3,4 తేదీలలో జరిగే 72 గంటల కాలేజీల బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో చేసిన సేవలు ఎల్లప్పుడూ గుర్తు ఉంటాయి




**పరిగి, జూన్ 30 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని డీసీఎంసీ గోదాంలో ఇన్చార్జిగా పనిచేసిన జి. నరసింహారెడ్డి పదవి విరమణ అభినందన సన్మాన కార్యక్రమాని నిర్వహించారు. పదవి విరమణ పొందిన జి. నరసింహారెడ్డి ని కర్ణాటక ప్రాంతంలోని కోట్రికే గ్రామానికి చెందిన భీమ్ రెడ్డి శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని, విరమణ పొందిన ఉద్యోగి నిరాశ చెందకుండా స్వేచ్ఛ జీవితాన్ని హాయిగా గడపాలన్నారు. విధి నిర్వహణలో మీరు చేసిన సేవలు ఎల్లప్పుడు గుర్తు ఉంటాయన్నారు.

## ఆశ్రిత గ్రూప్ ఏరో విల్లాస్ ప్రారంభించిన తనికెళ్ళ భరణి



**హైదరాబాద్, జూన్ 30 (ప్రజా జ్యోతి) :**నగరంలో విలాసవంతమైన గృహాలను నిర్మించాలనే కంపెనీ కలను నిజం చేసే దిశగా ఆశ్రిత గ్రూప్ తమ కొత్త ప్రాజెక్ట్లోని ఏరో విల్లాస్ అనే మోడల్ విల్లాను నగరంలోని సతంరాయి కాలనీలో ప్రముఖ నటుడు, రచయిత, కవి, దర్శకుడు తనికెళ్ల భరణి చేతుల మీదుగా ప్రారంభించినట్లు ఆశ్రిత గ్రూప్ చైర్మన్ డాక్టర్ ఎవిఆర్ మూర్తి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆధునికతతో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గరగా ప్రశాంతమైన వాతావరణంలో ఏరో విల్లాస్ అందంగా డిజైన్ చేసిన గేటెడ్ కమ్యూనిటీ అన్నారు. ఏరో విల్లాస్ కేవలం ఒక గృహ ప్రాజెక్ట్ మాత్రమే కాదు, ఇది మంచి అభిరుచికి, ఉన్నతమైన జీవనశైలికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో గాయని ఉష, నటుడు అశోక్ కుమార్, సంస్థ ఎండీ సత్యమూర్తి, డైరెక్టర్ శౌక్తిక్ రెడ్డి, సలహాదారు పురుషోత్తం రెడ్డి, ఆర్కిటెక్ట్ మేఘన పాల్గొన్నారు.

## ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేసిన మక్త మహబూబ్పేట్ గ్రామస్తులు



**అక్రమ బోర్ల ద్వారా నడుస్తున్న వాటర్ ప్లాంట్ లను తొలిగించాలి**

**నీటి వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**శేరిలింగంపల్లి,జూన్ 30 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి ఎమ్మార్వో కి తెలియజేయునది ఏమనగా మక్త మహబూబ్ పేట్ గ్రామం లో అక్రమంగా బోర్లు వేసి నడిపిస్తున్న వాటర్ ప్లాంట్ లను తొలిగించి, నిర్వాహకుల పై కఠిన చర్యలు తీసుకోవాలనీ కోరుతున్నాము. మక్తా గ్రామంలో కొంతమంది అక్రమంగా బోర్లు వేసి వాటర్ ప్లాంట్ ల ద్వారా నీటిని అమ్ముకుంటూ వ్యాపారం చేస్తూ దర్జాగా నీళ్లు అమ్మడం ద్వారా గ్రామంలోనీ ఇండ్లల్లో ఉన్న బోర్లు ఎండి పొయి నీటికి చాలా ఇబ్బందులు కలుగుతున్నాయనే విషయాన్ని గతంలో తమ దృష్టికి అనేక సార్లు తీసుకువచ్చామని, తమ సిబ్బంది వారి పై చర్యలు తీసుకోక పోగా వారికీ కొమ్ము కాస్తూ పిర్యాదు చేసిన వి విషయాన్ని అక్రమధారులకు తెలియజేస్తున్నారు.గ్రామంలో గతంలో కొందరు అక్రమంగా వేల ఫీట్ల లోతులో బోర్లు వేసి నీటి వ్యాపారం చేయడం వల్ల,తమ ఇండ్లలో బోర్లు ఎండిపోతున్నాయి.ఇలా అనేక చోట్ల ప్లాంట్ లున్నాయి.బోర్లను తొలిగించి,వాటర్ ప్లాంట్ లు నడిపిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలి.ఈ విషయం పై గతం లో ఎన్ని సార్లు పిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవడం లేధు.ఇప్పుడు కూడా చర్య తీసుకోకపోతే ఉన్నతాదికారుల ద్రుష్టికి తీసుకు పోయి, స్థానిక అధికారుల పై పిర్యాదు చేస్తామని. లేని యెడల ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని తమరికి తెలియజేస్తున్నాము. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## రాజీవ్ గృహకాల్పలో వున్న ఖాళీ ప్లాట్లను పేద ప్రజలకు కేటాయించాలి.

**పాలబిందెల శ్రీనివాస్ సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి.**



**కుత్బుల్లాపూర్ జూన్ 30(ప్రజా జ్యోతి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని రాజీవ్ గృహకాల్పలో జరుగుతున్న అవకతవకలు అలాగే సమస్యల పై మేడ్చల్ ‾ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో అనేక అవకతవకలు జరుతున్నాయి అని, రాజీవ్ గృహకల్పలో ఖాళీగా వున్న ప్లాట్లులలో అనేక అరాచకం కార్యకలాపాలు జరుగుతున్నాయి అని స్థానికంగా వున్న ప్రజలు అంటున్నారు అని అన్నారు . అక్కడ సమస్యలపై పోరాటం చేసే యువత గంజాయికి, మద్యానికి బానిసలుగా మరీ సమస్యల పై పోరాటం చేయడం వదిలేశారు అని7 అన్నారు. రాజీవ్ గృహకల్ప బ్లాక్ నెంబర్ 31 ప్లాటు నెంబర్ 25 ఖాళీగా వుంది అని స్థానిక ప్రజలు చెప్పారు అని అన్నారు. అలాగే దాదాపు 50 ప్లేట్లు ఎవ్వరి కేటాయించలేదు అని వాటి కొంత మంది కబ్జాదారులు కబ్జా చేశారు అని అన్నారు. అటి ప్లాట్లు పరిశీలించి కబ్జాదారుల నుండి ఖాళీ చేయించి పేద ప్రజలకు కేటాయించాలని లేనిపక్షంలో సీపీఐ పార్టీగా పేద ప్రజలకు పంచుతాము అని వారు హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశీ. యాదయ్య, బి.కుమారు తదితరులు పాల్గొన్నారు

## పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులుకి సన్మానం



**పరిగి, జూన్ 01 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణానికి చెందిన ప్రధానోపాధ్యాయులు కనకాచారి సోమవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు వారిని పూలమాలలతో శాలువాలు కప్పి సన్మానించి వారి సేవల కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి, నాయకులు జగదీశ్వర్, మీర్ తాహెర్ అలీ మాణిక్యం, ఎంఈఓ గోపాల్, లక్నాపూర్ శ్రీనివాస్, లక్ష్మీకాంత్ ప్రవీణ్, నరేష్ తోపాటు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇతర ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు

హెల్త్ క్యాంపును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్.



**తిరుమలగిరి జూన్ 30 (ప్రజా జ్యోతి)**కంటోన్మెంట్ నియోజకవర్గంలోని న్యూ బోయినపల్లి పెన్షన్ కాలనీలో శ్రీ గణేష్ ఫౌండేషన్,కాంగ్రెస్ యువజన నాయకులు ముకుల్,మారేడుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పేద ప్రజలకు సోమవారం ఉచిత మెగా మెడికల్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతు పేద ప్రజలకు అన్నివిధాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేస్తున్నామని,అదేవిధంగా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయించి కళ్ళ అద్దాలు అందజేస్తున్నామని తెలిపారు.మారేడ్ పల్లి లోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదవారికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలకై రెండు లక్షల రూపాయలు విరాళాలు అందజేసినట్లు తెలిపారు.తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ ఏరియాలో పేద ప్రజలకు పలు మాలిక సదుపాయాలు కల్పించడంతో పాటు మెడికల్ క్యాంపులు కంటి వైద్యం,శస్త్ర చికిత్స లు అందజేస్తామని తెలిపారు. పేద ప్రజలకు అనారోగ్యం కలిగితే డబ్బులు లేక అనేక ఇబ్బందులు పడుతుంటారు అని అదేవిధంగా కంటి సమస్యలు వస్తే కంటి పరీక్షలు చేయించుకోవడానికి డబ్బులు లెక్క కంటి చికిత్సలు చేయించుకోవడానికి వెళ్లలేక అనేకమంది కంటిచూపుకు దూరమవుతున్నారని,అలాంటి వారందరికీ తమ ఎస్ జి ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక మారేడుపల్లిలోని లయన్స్ క్లబ్ కమిటీ ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు చేయిస్తామని తెలిపారు.నియోజకవర్గంలోని పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో వారికి సహాయ సహకారాలు,ఉచిత మెడికల్ సేవలు అందించడానికి తాము ఎప్పుడు నిత్యం అందుబాటులో ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్,నాయకులు ముప్పిడి మధుకర్,చిర్రబోయిన సంతోష్ యాదవ్,మురళి ముదిరాజ్,వేణుగోపాల్ రెడ్డి,119డివిజన్ కాంగ్రెస్ యువజన అధ్యక్షులు పాలిశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### నాలానిర్మాణం పనులతో పాటు నూతన అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులకు చర్యలు చేపట్టి

# ట్రాఫిక్ రద్దీని తగ్గించాలి



బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ జూన్ 30(ప్రజా జ్యోతి)**ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఈరోజు 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ రామిరెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్ లలో వివిధ విభాగాల అధికారులతో పర్యటించారు.

ఈ సందర్భంగా సుచిత్ర, అల్వాల్, బ్యాంక్ కాలనీ వంటి ప్రాంత వాసులు త్వరగా వారి గమ్యస్థానాలను చేరేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఐడిపిఎల్ నుంచి రామ్ రెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్ ల మీదుగా ఉన్న రోడ్డుపై ఉదయం, సాయంత్రం వేళల్లో అధిక సంఖ్యలో వాహనాలు తిరగడం వల్ల తీవ్ర రద్దీగా మారుతుందని, పోటీ పరీక్షల సమయాల్లో అయితే ఇది మరింత రద్దీగా మారుతుందని తద్వారా పిల్లలు, కాలనీలలోని వయోవృద్ధులు ఆ రోడ్డులో నడవలేక తీవ్ర అవస్థలు పడుతున్నారని, ఈ సమస్యను తగ్గించేందుకు ఐడిపిఎల్ నుంచి దిల్ కుష్ నగర్ వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణము చేపట్టాలని స్థానికులు ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా పాపయ్య యాదవ్ నగర్, రాంరెడ్డి నగర్ లలో నెలకొని ఉన్న కల్వర్టు నిర్మాణ పనులు, బ్రిడ్జి నిర్మాణం మరియు విస్తరణ, 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు, మసీదు నుండి భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టడం వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ఐడిపిఎల్ నుంచి దిల్ కుష్ నగర్ వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణంతోపాటు, నాలా బ్రిడ్జి పనులను, రామిరెడ్డి నగర్ లో నూతన కల్వర్టు నిర్మాణము, భూగర్భ డ్రైనేజీ పనులను, ప్రధాన రహదారిని 100 ఫీట్లకు విస్తరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గతంలో 2020వ సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వము గెజిట్ ద్వారా దిల్ కుష్ నగర్ నుంచి పాపయ్య యాదవ్ నగర్ వరకు చేపట్టడం జరిగిందని, తద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించామని, ఈ ఐడిపిఎల్ మెయిన్ రోడ్డు నుంచి రామ్ రెడ్డి నగర్, పాపయ్య యాదవ నగర్ లకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపడితే ట్రాఫిక్ సమస్యను మరింత పరిష్కరించవచ్చని అన్నారు. అనంతరం స్థానిక హనుమాన్ దేవాలయం నందు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డీఈ పాపమ్మ, ఏఈ అనురాగ్, మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు సురేందర్ రెడ్డి, బొంబాయి శ్రీను, నార్లగంటి బాలయ్య, నార్లకంటి రమేష్, రమణారెడ్డి, రామిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యాదవ రెడ్డి, ఉపాధ్యక్షులు హీరాలాల్ భాటి, పాపిరెడ్డి, కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, సుభాష్ గౌడ్, రవీందర్ రెడ్డి, జయేంద్ర గౌడ్, సత్యనారాయణ, పాపయ్య యాదవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భవ్ నారాయణ, సాయి బాబు, నరసింహా రెడ్డి, పీసీ రావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలలో మౌలిక సదుపాయాలకై దాతలు ముందుకు రావాలి



మౌలిక సదుపాయాలు ప్రారంభిస్తున్న నాయకులు ముప్పిడి మధుకర్.

**తిరుమలగిరి జూన్ 30 (ప్రజా జ్యోతి)** సికింద్రాబాద్ పాత బోయినపల్లిలోని ఓల్డ్ ఎయిర్ పోర్టు రోడ్ లో గల హిందు స్మశాన వాటికలో స్థానిక హిందు స్మశాన వాటిక సంఘం ఆద్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్ సుమారు1లక్ష రూపాయలు తన స్వంత ఖర్చులతో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు.ఈ మేరకు సోమవారం స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన స్నానాల ఘట్టాలను,బాత్రూంలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మనిషి చివరి మజిలి స్మశాన వాటికలని అలాంటి స్మశాన వాటికలను అభివృద్ధి చేసుకోవడానికి దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకుండా కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రతి ఒక్కరు చేయూత నందించాలని కోరారు.కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ఆధ్వర్యంలో స్మశాన వాటికలో సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా స్మశాన వాటిక మరింత అభివృద్ధి చేయడానికి తమవంతు సహాయంగా స్థానికులు వెనిగల రమేష్ 20వేలు,శ్రీనివాస్ ముదిరాజ్ సైతం 20వేల రూపాయల విరాళాలు అందజేశారు.మరి కొంతమంది దాతలు స్వచ్ఛందంగా విరాళాలు అందించి స్మశాన వాటికల అభివృద్ధికి సహకరించాలని స్థానిక నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో విజయ్,రామారావు,కొండల్ రావు,లడ్డు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే 100 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి కాపాడగలిగాం

### ప్రభుత్వ భూమే అనే సీసీఎల్ నుండి ఆర్డర్ రావడం చాలా సంతోషం

### శంషాబాద్ తహసిల్దార్ భూమిని స్వాధీనం చేసుకొని బోర్డు ఏర్పాటు చేయాలి

### సుల్తాన్ పల్లి మాజీ సర్పంచులు సిద్దేశ్వర్ ముదిరాజ్, దండు ఇస్తారి



**రాజేంద్రనగర్, జూన్ 30 (ప్రజా జ్యోతి)** సమిష్టి కృషితోనే 100 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి కాపాడగలిగాం అని సుల్తాన్ పల్లి గ్రామం మాజీ సర్పంచులు యాటకాని సిద్దేశ్వర ముదిరాజ్, దండు ఇస్తారి అన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 129, 142 లో 25 ఎకరాల 10 గుంటల భూమి ప్రభుత్వాన్ని దేని సిసిఎల్ నుండి అప్పటి కమిషనర్ నవీన్ మెటల్ ఐఏఎస్ ఆర్డర్ ఇవ్వడానికి స్వాగతిస్తూ సోమవారం శంషాబాద్ లోని ఎంఎంఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుల్తాన్పల్లి గ్రామం మాజీ సర్పంచులు యాటకర్ సిద్దేశ్వర ముదిరాజ్, దండు ఇస్తారి గ్రామస్తుల తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 129 లో 16 ఎకరాల 24 గంటల భూమి ఉంది, 142 సర్వే నెంబర్లు 8 ఎకరాల 26 గుంటల భూమి ప్రభుత్వ భూమిగా ఉంది ఈ భూమిలో బోడవానికుంట కూడా ఉంది అన్నారు. ఈ ప్రభుత్వ భూమిలో 2007 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం సుల్తాన్ పల్లి గ్రామంలోని నిరుపేదలకు 84 మందికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో 84 ఇండ్లపట్టాలను మంజూరు చేసింది అన్నారు. అంతేకాకుండా కుంట పునరుద్ధరణ కూడా ప్రభుత్వం నుండి 15 లక్షల నిధులు మంజూరు చేసి పూడికతీత పనులు కూడా చేయడం జరిగిందన్నారు. అయితే కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ భూమి



ప్రభుత్వ భూమి కాదని పట్టా భూమని 2007 నుంచి 2018 వరకు కోర్టులో కేసు కొనసాగుతుంది. అయితే రియల్ ఎస్టేట్ వ్యాపారులు నకిలీ పత్రాలు సృష్టించి అధికారులు తప్పుదోవ పట్టించే ఏదో ఒక ఆర్డర్తో 2022 సంవత్సరంలో కొత్త పట్టా పాస్ పుస్తకాలను మంజూరు చేయించుకున్నారు అయితే తమకు ప్రభుత్వం ఉంది పట్టా పాస్ పుస్తకాలు వచ్చాయని భూమిలోకి వచ్చే జెసిబితో చదును చేస్తుండగా గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్న ఈ కేసులు కూడా నవోదయ అన్నారు అయితే అప్పటినుండి గ్రామస్తులం అంతా కలిసి అనేకమార్లు తహసీల్దారుకు, ఆర్డిఓకు, కలెక్టర్ కు, వినతి పత్రాలు ఇస్తూ, సీసీఎల్ లో 2005 సంవత్సరం నుంచి భూమికి సంబంధించిన పత్రాలు అన్నింటిని సమర్పించడం జరిగిందన్నారు.దీనితో పాటు కోర్టులో కూడా పోరాడాం అన్నారు. సీసీఎల్ లో భూమి రికార్డులను పరిశీలించి మార్చి 2025 లో ఆర్డర్లు అప్పటి సీసీఎల్ కమిషనర్ రిజర్వ్ చేయడం జరిగిందన్నారు. సుల్తాన్ పల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 129 లోని 16 ఎకరాల 24 గంటలు, నూట నలభై రెండు సర్వే నెంబర్ లోని 8 ఎకరాల 26 గుంటల భూమి ప్రభుత్వానికి చెందింది అని ఏప్రిల్ 3వ తేదీ 2025లో సిసిఎల్ కమిషనర్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది అన్నారు. వెంటనే సుల్తాన్ పల్లి లోని భూమిని స్వాధీనం చేసుకొని రిపోర్టు ఇవ్వాలని అధికారులకు ఆర్డర్ ఇవ్వడం జరిగింది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రికార్డును పరిశీలించి ప్రభుత్వ భూమిగా ప్రకటించడం ఆర్డర్ ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు.గ్రామస్తులందరి సమిష్టి సహకారంతోనే 100 కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడగలిగామన్నారు. ఈ ప్రభుత్వ భూమిని శంషాబాద్ తహసిల్దార్ వెంటనే స్వాధీనం చేసుకొని బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఈ కార్యక్రమంలో సుల్తాన్ పల్లి గ్రామ ప్రజలు లక్ష్మయ్య, ప్రభాకర్ గౌడ్, మల్లికార్జున్, రాజు గౌడ్, మైలారం రాజు, కావలి ఈశ్వర్, శ్రీశైలం, శివకుమార్ గౌడ్, హనుమంతు, అనిల్, రాఘవేందర్, మురళి, సిద్ధిక్, సాయి తదితరులు.

## ఏఐఎస్ బిఓఎఫ్ యొక్క 29వ తవార్షిక జనరల్ కౌన్సిల్ విజయవంతంగా పూర్తి

**శేరిలింగంపల్లి,జూన్ 30 (ప్రజాజ్యోతి):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అతి పెద్ద అధికారుల ప్రాతినిధ్య సంస్థ అయిన ఆల్-ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫీసర్స్ ఫెడరేషన్ దేశవ్యాప్తంగా 1 లక్ష మందికి పైగా అధికారుల సభ్యత్వంతో, 2025 జూన్ 27 నుండి 29 వరకు హైదరాబాద్లోని షామీరే ట్లోని లియోనియా హెూలిస్టిక్ డెస్టినేషన్లో తన 29వ తవార్షిక జనరల్ కౌన్సిల్లు విజయవంతంగా ముగించింది, దీనికి సమాఖ్య అధ్యక్షుడు కామ్రేడ్ అరుణ్ కుమార్ బిషోయ్ మరియు సమాఖ్య ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రూపమ్ రాయ్ నాయకత్వం వహించారు.మూడు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రతినిధులు పరిశీలకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఇది అధికారుల సోదరభావం యొక్క బలం ఐక్యతను ప్రతిబింబిస్తూ ఉత్సాహభరితమైన ప్రజాస్వామ్య వాతావరణంలో జరిగింది.ఈ సెషన్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసర్స్ అసోసియేషన్లోని 17 సర్కిల్ల నుండి వచ్చిన 700 మంది ప్రతినిధులు మరియు పరిశీలకులతో సహా దాదాపు 2000 మంది అధికారులు పాల్గొన్నారు.జనరల్ కౌన్సిల్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్లు సత్కరించారు, వీరిలో మేనేజింగ్ డైరెక్టర్ వినయ్ ఎం. టోన్సే డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ %ు% సిడిఓ కిషోర్ కుమార్ పోలుదాసు, హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ సహదేవన్ రాధాకృష్ణన్ ఉన్నారు.ఈ సందర్భానికి మరింత వైభవాన్ని చేకూర్చుతూ, ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకులు ఏఐబిఈఏ జనరల్ సెక్రటరీ కామ్. సిహెచ్ వెంకటాచలం ఎన్ సిబిఈ జనరల్ సెక్రటరీ కామ్. ఎల్. చంద్రశేఖర్ ఏఐబి ఓసి అధ్యక్షుడు కామ్. ఆర్. శేఖరన్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు.పరంభ సెషన్ లో వారి జ్ఞానోదయమైన చర్చ ఈ కార్యక్రమాన్ని సోదర ఉత్సాహం మెరుపుతో ట్రేడ్ యూనియన్ నాయకుల స్వతంత్ర సమావేశంగా మార్చే అవసరమైన సారాంశాన్ని జోడించింది. ఉత్తేజకరమైన పదాలతో జతచేయబడిన ఉత్సాహభరితమైన వాక్చాతుర్య నైపుణ్యాలు ఐక్యత మరియు సామూహిక బలం యొక్క స్ఫూర్తిని బలోపేతం చేశాయి,ఇది అసెంబ్లీని ఉత్తేజపరిచే ప్రతిధ్వనించేలా చేసింది.కృతజ్ఞతా చిహ్నంగా,దశాబ్దాలుగా అధికారుల ఉద్యమానికి అపారమైన కృషి చేసిన ఏఐఎస్ బిఓ ఎఫ యొక్క అనుభవజ్ఞులైన నాయకులను సెషన్లో సత్కరించారు.వారి త్యాగాలు సభ్యుల పట్ల అంకితభావం ఈ రోజు ఉన్న విధంగా సంస్థను రూపొందించడంలో వారి కృషికి తగిన విధంగా హృదయపూర్వకంగా ప్రశంసలతో కృతజ్ఞతతో గుర్తించబడ్డాయి అధికారుల సేవా పరిస్థితులు,మానవ వనరుల విధానాలు,బ్యాంకింగ్ సంస్కరణలు భవిష్యత్తులో ప్రభుత్వ రంగ బ్యాంకుల అధికారులకు ఎదురయ్యే సవాళ్లకు సంబంధించిన కీలక అంశాలపై కౌన్సిల్ విస్తృతమైన చర్చను నిర్వహించింది. ఆడిట్ చేయబడిన ఖాతాలు,విధాన పత్రలు సంస్థాగత విషయాలను సభ ముందు ప్రవేశపెట్టి,చర్చించి, ఏకగ్రీవంగా ఆమోదించారు.ప్రతినిధి సమావేశంలో అన్ని సర్కిల్ అసోసియేషన్ నుండి ప్రతినిధులు అధికారుల గురించి ప్రశ్నలు సమస్యలను లేవనెత్తారు.ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై కామ్రేడ్ రూపమ్ రాయ్ తగిన నవీకరణతో ప్రతిస్పందించారు సమాఖ్య జోక్యం అవసరమయ్యే అంశాలపై ప్రస్తుత పరిణామాల గురించి సభకు తెలియజేశారు.సాధారణంగా దాని సభ్యుల ప్రయోజనాలను సమాజాన్ని పరిరక్షించడంలో సమాఖ్య పాత్రను బలోపేతం చేయడానికి అనేక ముఖ్యమైన తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### తెలంగాణ ఉద్యమకారుడు దేశమొల్ల ఆంజనేయులు


### టియుఎఫ్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శాంతియుత దీక్షలు




**చేవెళ్ల జూన్ 30(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుడు దేశమొల్ల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి, మొయినాబాద్ మండల కేంద్రంలో టియుఎఫ్ ఆధ్వర్యంలో శాంతియుత దీక్షలో తెలంగాణ ఉద్యమకారుడు దేశమొల్ల ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామని హామీ ఇవ్వడంతో పాటు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టారని గుర్తు చేశారు. అధికారంలోనికి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా ఉద్యమ కారుకులకు ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం ఉద్యమకారులను అవమానపర్చడమేనని పేర్కొన్నారు. ఉద్యమకారులకు ఉండడానికి ఇంటి జాగా , పెన్షన్ వస్తుందనే ఆశతో తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఇండ్ల స్థలాలు ఇవ్వకపోతే ఉద్యమ కారుల సత్తా ఏమిటో ప్రభుత్వానికి చూపిస్తామని, మరో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మొయినాబాద్ మండల అధ్యక్షుడు మైపాల్ రమేష్, ముకుంద రెడ్డి, రాజేందర్, శంకర్పల్లి మండల అధ్యక్షుడు అశోక్, పద్మ, ప్రతాపరెడ్డి, పండిత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# రగ్బీ ప్రీమియర్ లీగ్‌లో హైదరాబాద్ హీరోస్‌కు తృతీయ స్థానం

### జావేద్ హుస్సేన్‌కు ఇండియన్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్ అవార్డు



**హైదరాబాద్, జూన్ 30 (ప్రజా జ్యోతి) :** జీఎంఆర్ రగ్బీ ప్రీమియర్ లీగ్(ఆర్పీఎల్) తొలి సీజన్‌లో హైదరాబాద్ హీరోస్ మూడో స్థానాన్ని కైవసం చేసుకుందని హైదరాబాద్ హీరోస్ కెప్టెన్ మాన్యుయెల్ మోరెనో సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బెంగళూరు బ్రేవ్‌హార్ట్స్‌తో జరిగిన వర్గీకరణ పోరులో 17-12 తేడాతో గెలిచిందన్నారు. ఈ మ్యాచ్‌లో ఫేవరెట్‌గా బరిలో నిలిచిన హీరోస్ జట్టు అందుకు తగ్గట్టుగా ఆడిందన్నారు. గాయాల కారణంగా జావేద్ హుస్సేన్, టెరియో తమాని, లౌతారో బజన్ వెలెజ్ వంటి కీలక ఆటగాళ్ల సేవలు లేకుండానే ఈ పోరులో స్థిరంగా ఆడి బ్రేవ్‌హార్ట్స్‌ను ఓడించిందన్నారు. కెప్టెన్ మోరెనో, జోజి నసోవా, కెవిన్ వెకేశా, భూపిందర్ సింగ్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ అపూర్వ నూతన అధ్యక్షునిగా డా.ఇ.ఎస్.సూర్యనారాయణ



**హైదరాబాద్, జూన్ 30 (ప్రజా జ్యోతి) :** లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ డిస్ట్రిక్ట్ 320ఎ, రిజియన్ 7, జోన్ 2, లయన్ స్టిక్ ఇయర్ 2025-26 నూతన అధ్యక్షునిగా సమాజ సేవకులు కళాపోషకులు లయన్ డాక్టర్ ఇఎస్.సూర్య నారాయణను సోమవారం జరిగిన లయన్స్ క్లబ్ ఆఫ్ అపూర్వ అధ్యక్ష ఎన్నికల్లో లయన్ టి. నైనదేవి ఎం.జె.ఎఫ్.రిటైర్డ్ జాయింట్ కలెక్టర్, అపూర్వ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్, లయన్ వై.సుధాకర్ రావు, క్లబ్ సభ్యుల సమక్షంలో నిర్వహించిన ఎన్నికల్లో క్లబ్ నూతన అధ్యక్షునిగా లయన్ డా.ఇ.ఎస్.సూర్యనారాయణను కార్యదర్శిగా లయన్ డా.ఎల్.మహేష్ ను, ట్రెజరర్ గా, లయన్ టి.నైనదేవిని, ఎం.జె.ఎఫ్. ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికై ఈ కమిటి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని జూలై 6న లయన్స్ భవన్, సికింద్రాబాద్ లో అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామనితెలిపారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఎ, గవర్నర్ లయన్ డా.జి.మహేందర్ కుమార్ రెడ్డి, పి.ఎం.జె.ఎన్, ఇండక్షన్ ఆఫీసర్ గా లయన్ వైవి.రామచంద్రరావు, పి.ఎం.జె.ఎఫ్, ప్రత్యేక అతిథిగా సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ హాజరు కానున్నట్లు చెప్పారు.

## సహానా సిస్టమ్ కు రాయల్ థాయ్ నుండి ఆర్థిక పర్యావరణ ఆమోదం

SAHANA
system limited

**సోమాజిగూడ,జూన్30(ప్రజాజ్యోతి) :** సహానా సిస్టమ్ లిమిటెడ్‌కు రాయల్ థాయ్ నుండి ఆర్థిక పర్యావరణ వ్యవస్థ మెరుగుదల ప్రతిపాదనపై అధికారిక ఆమోదం అందిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యాధునిక ఐటీ సర్వీస్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్ యొక్క విశిష్ట ప్రొవైడర్ అయిన సహానా సిస్టమ్ లిమిటెడ్ ఆర్థిక పర్యావరణ వ్యవస్థకు సంబంధించి దాని వ్యూహాత్మక నిశ్చితార్థంలో గణనీయమైన మరియు అధికారిక పురోగతిని ప్రకటించడానికి సంతోషంగా ఉంది. చెల్లింపు మౌలిక సదుపాయాల వ్యూహాత్మక మెరుగుదల మరియు ఆర్థిక చేరిక యొక్క విస్తృత పురోగతి కోసం సహానా యొక్క సమగ్ర ప్రతిపాదనను అధికారికంగా అంగీకరిస్తూ, రాయల్ థాయ్ యొక్క ఆర్థిక మంత్రిత్వ శాఖ నుండి కంపెనీకి ఒక సమాచారం అందిందన్నారు. జాతీయ ఆర్థిక వృద్ధికి సమగ్ర స్తంభాలుగా డిజిటల్ మౌలిక సదుపాయాల బలోపేతం మరియు ఆర్థిక చేరిక విస్తరణకు ప్రాధాన్యత ఇవ్వడం.ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రతిపాదిత సమావేశానికి దాని అనుకూలతను సూచించిందన్నారు. లాజిస్టికల్ ఏర్పాట్లు క్రమబద్ధీకరించబడతాయని, వీలైనంత త్వరగా సహానాకు తిరిగి వస్తామని కమ్యూనికేషన్ నిర్ధారిస్తుందన్నారు.

# దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం

### సీఐటీయూ ఆశ వర్కర్స్ యూనియన్

### కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఆశ వర్కర్స్ లు మెడికల్ అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చారు.



**కూకట్ పల్లి, జూన్ 30 (ప్రజా జ్యోతి) :**సమ్మెను జయప్రదం చేద్దాం అని సమ్మె నోటీసులు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సబియా మాట్లాడుతు శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఈ చర్యలు భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 19(1)సి, ఆర్టికల్ 21, 24, 39(డి)కి విర్ధుమైనవి. కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుంది. కార్మికుల సమిష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుంది. సమ్మె హక్కుకు సైతం పరిమితులేర్పడతాయి. ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోతారు, కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుంది అని కార్మిక సంఘాలు భావించాయి. వీటితో పాటు ఆరోగ్య రంగాన్ని ప్రైవేటీకరణ చేస్తూ నిర్వీర్యం చేస్తున్నది. ఆశా వర్కర్లకు నేటికీ స్థిర కనీస వేతనం నిర్ణయం చేయకుండా కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తున్నది. 2025 జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మా సంఘం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కూడా పాల్గొనాలని నిర్ణయించాము. సమ్మె జయప్రదం చేద్దాం అని ఆశలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో సబియా, నాజిమా, లలిత, పద్మ, రుక్మిణి, స్వర్ణ, అఫ్రీన్, స్వప్న, సరిత, ఉమారాణి, కళ్యాణి, రాణి, కళావతి, సోమలత తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు:1. నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి. 2. 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి. ఆశా వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలి.



3. ఆశా వర్కర్లకు స్థిర కనీస వేతనం నెలకు రూ.26,000/- లుగా నిర్ణయించాలి.

4. 45వ మరియు 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం ఆశా వర్కర్లకు పెన్షన్ మరియు ఇతర సామాజిక భద్రతా ప్రయోజనాలను కల్పించాలి.

5. ఆశా వర్కర్లను 3వ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. 6. ఆశా వర్కర్లను (యన్హెచ్‌వ్యం)ని శాశ్వత ఆరోగ్య కార్యక్రమం (పథకం)గా నిర్ణయించాలి.

7. దేశవ్యాప్తంగా ఒకేవిధమైన పని పరిస్థితులు అమలులోకి తేవాలి. 8. వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, 20 రోజుల క్యాజువల్ సెలవులు మరియు వేతనంతో కూడిన మెడికల్ సెలవులను నిర్ణయించాలి.

9. రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ ప్రకటించే వరకు పదవీ విరమణ ఉండరాదు. 10. సీనియారిటీ ప్రాతిపదికన ఆశా వర్కర్లను (ఎయనియం) పోస్టుల్లో పదోన్నతి కల్పించాలి. 11. అన్ని పిహెచ్సిలు/యుపిహెచ్సీలు మరియు జిల్లా, రాష్ట్ర ఆసుపత్రులలో ఆశాలకు విశ్రాంతి గదులు ఏర్పాటు చెయ్యాలి.

12. విధుల నిర్వహణ కోసం ఆశా వర్కర్లకు స్కూటర్ ఇవ్వటంతో పాటు దానికయ్యే పెట్రోల్ ఖర్చులను చెల్లించాలి. 13. ఆన్లైన్ పని కోసం మంచి నాణ్యమైన ట్యాబ్లు, డేటా ప్యాక్, నెట్వర్క్ ఇవ్వటంతో పాటు సరైన శిక్షణను అందించాలి. 14. ఆరోగ్యం (ఆసుపత్రులతో సహా) అన్ని ప్రాథమిక సేవలను ప్రైవేటీకరించడానికి ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వరంగ సంస్థల (పిఎస్ఐలు) మరియు సేవలను ప్రైవేటీకరించరాదు. 15. రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి. 16. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నియంత్రించాలి.

# శంషాబాద్‌లో పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

### 13 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

### 65,890 నగదు, 12 బైకులు, 13 సెల్ ఫోన్లు స్వాధీనం



**రాజేంద్రనగర్, జూన్ 30 (ప్రజా జ్యోతి)** గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారన్న పక్క సంవత్సరంతో శంషాబాద్ పోలీసులు ఒక్కసారిగా దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న 13 మంది నిందితులతో పాటు,65,890 నగదు, 12 బైకులు, 13 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊట్ పల్లిలో చోటుచేసుకుంది.

శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఊట్ పల్లిలో ఉన్న సదరన్ వెంచర్ లోని నిర్మానుష ప్రాంతంలో పేకాట ఆడుతున్నారని పక్క సమాచారం రావడంతో సోమవారం పేకాట ఆడుతున్న స్థావరంపై దాడులు నిర్వహించి అక్కడ పేకాట ఆడుతున్న నర్కూడ కు చెందిన గాజుల వెంకటేష్, నరసింహ, దీవెళ్ళ వెంకట్రావు, గౌండ్ల వేణుగోపాల్, రాళ్లగూడ చెందిన తన్నీరు శ్రీకాంత్, హుడా కాలనీకి చెందిన తన్నీరు శివ, ఊట్ పల్లికి చెందిన విక్రమ్ గౌడ్, మహేందర్, శంషాబాద్ కు చెందిన తిమ్మప్ప, శంషాబాద్ ఆర్.బి నగర్ కు చెందిన శ్యామ్, కిషన్ బాగ్ కు చెందిన సయ్యద్ బాషా, చంద్రాయన గుట్ట చెందిన కొమ్ము చిన్నబాబు, కవ్వ గూడ కు చెందిన కొండపాటి మల్యాద్రి. 13 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 65,890 నగదు, 12 బైకులు, 13 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

### ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలి

### ఎన్ ఎస్ యు ఐ నాయకులు డిమాండ్




**కూకట్ పల్లి, జూన్ 30 (ప్రజా జ్యోతి) :** ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి పిలుపుమేరకు రాజ్యాంగం నుండి సామ్యవాదం, సెక్యులరిజం పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హెూసబాలే చేసిన అసంవిధానిక వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గణేష్ నగర్ నుండి ఐడిపిల్ చౌరస్తా వరకు నిర్వహించిన నిరసన ర్యాలీలో జాతీయ ఎన్ ఎస్ యు ఐ సమన్వయకర్త మన్నె జీవన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్ధన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుందన్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు మన్నె జీవన్, గొల్ల జాన్, కుందన్ యాదవ్ వర్ధన్, మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై, రాజ్యాంగంలో ఉన్న సెక్యూరిజం సోషలిజం తీసివేయాలని అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి ఆర్ఎస్ఎస్ మోహన్ భగవత్, దత్తాత్రేయ దిష్టిబొమ్మ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఒక్క వైపు దేశ ప్రజలు అంత ఐక్యత తో ముందు సాగుతుంటే ఆర్ఎస్ఎస్ దేశ ప్రజలలో విషం నింపే ప్రయత్నం చేస్తుంది. ఈ ఒక్క కుట్రను దేశ ప్రజలు అంత తిప్పి కొడుతారు అని విద్యార్థి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు రిత్విక్, ప్రవీణ్, సాద్విక్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కేంద్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను

# సద్వినియోగం చేసుకోవాలి

**అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు వెంకటేష్**

**కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై అత్తాపూర్ డివిజన్‌లో కరపత్రాల పంపిణీ**



**రాజేంద్రనగర్, జూన్ 30 (ప్రజా జ్యోతి)** కేంద్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రధానిగా 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు వివరిస్తున్న బిజెపి నాయకులు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ అయ్యాక దేశ భద్రతపై ప్రత్యేక దృష్టి దేశాన్ని తిరుగులేని శక్తిగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసేలా ప్రధాని నరేంద్ర మోడీ కొనసాగుతుందన్నారు. దేశభద్రతే కాకుండా దేశంలోనే ప్రతి పేదవాడికి అభివృద్ధి పలాలు అందాలనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి నేరుగా పేద ప్రజలకు అందే విధంగా కృషి చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేర్లు మార్చి అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలన్నీటిలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతోనే అమలు అవుతున్నాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను బిజెపి నాయకులు కార్యకర్తలు గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు విజయ్ కుమార్, నాయకులు రాజు, వెంకటరెడ్డి, శశికాంత్ వర్మ,

విమల్ వర్మ, నరేష్, ముఖేష్, బిరాదర్, విజయ్ స్వామి,

విజయరావత్, ఉమా లకన్, వెంకటేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యువత కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా వెన్నుముకల ఉంటుంది

**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి పార్టీ ఇన్చార్జి బండి రమేష్**



**కూకట్ పల్లి, జూన్ 30 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీకి యూత్ ఎల్లప్పుడూ వెన్నెముకలా ఉంటుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం ఆధ్వర్యంలో సోమవారం మూసాపేట్ లోని పార్టీ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విజయవకాశాల్లో యూత్ కాంగ్రెస్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది అన్నారు. రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు, డివిజన్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సభను విజయవంతం చేయాలి

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**ముఖ్యఅతిథిగా ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాక**

**చేవెళ్ల జూన్ 30(ప్రజా జ్యోతి):** ఎల్బీ స్టేడియం లో జులై 4న జరిగే కాంగ్రెస్ సభను విజయవంతం చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జులై 4వ తేదీన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సభకు ఏఐసిసి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే హాజరవుతారని తెలిపారు. కావున





పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ కమిటీల సభ్యులు సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల విద్యపై చిత్తశుద్ధి లేని రాష్ట్ర ప్రభుత్వం

**కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్**



**యాచారం, జూన్ 30 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వానికి పేదల విద్యపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్ అన్నారు. జులై 4, 5న మన్నెగూడ ఎన్ఎస్ఆర్ నగర్ లో జరగనున్న కెవిపిఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం రాగన్నగూడలో కెవిపిఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ సామెల్, మస్కు ప్రకాష్ కారత్ లు మాట్లాడారు. గురుకులాలను నిర్వీర్యం చేస్తున్నారని బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థులకు నాలుగేళ్లుగా పెండింగ్ బిల్లులు ఉండడం వలన జిల్లాలో విద్యార్థులను స్కూల్లో జాయిన్ చేసుకోవడం లేదని ఫీజులు కట్టమని పుస్తకాలు బట్టలు కొనమని మనోవేదనకు యజమాన్యాలు వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. మంత్రులు, కలెక్టర్, అధికారులు ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని అన్నారు. సంక్షేమ హాస్టల్లలో మెరుగైన విద్యను అందించడంతోపాటు సమస్యలను పరిష్కరించాలని అన్నారు. దళితుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో విద్యా వైద్యం ఉపాధి ఇండ్లు ఇళ్ల స్థలాలు ఉపాధి హామీ సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆశీర్వాదం, యాదగిరి, జంగయ్య పగిల్ల మధు జ్యోతి బసు తదితరులు పాల్గొన్నారు.

## బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నవభారత్ అక్షరాస్యత కార్యక్రమం

**హాజరైన బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర, ఎంఈఓ విజయ్ కుమార్.**

**రాజేంద్రనగర్, జూన్ 30 (ప్రజా జ్యోతి** నవభారత్ అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్, నార్సింగి మున్సిపాలిటీ, మణికొండ మున్సిపాలిటీల మెప్మా సమన్వయంతో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ పై అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాజరైన బండ్లగూడ



జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర, ఎంఈఓ విజయ్ కుమార్. ఈ అవగాహన సదస్సులో పాఠశాల విద్యావకాశం కోల్పోయిన 15 సంవత్సరాలు ఆ పైబడిన నిరక్షరాశులను గురించి జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ప్రాథమిక అక్షరాస్యత, ప్రాథమిక విద్యతో పాటు డిజిటల్



అక్షరాస్యత, కీలకమైన జీవన నైపుణ్యాలు, ఆర్థిక అక్షరాస్యత, వృత్తి నైపుణ్యాలు, నిరంతర విద్యను అందించుటపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్, నార్సింగి మున్సిపాలిటీ, మణికొండ మున్సిపాలిటీకి సంబంధించిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యలపై మంత్రి సీతక్కకు వినతి



హైదరాబాద్, జూన్ 30 (ప్రజా జ్యోతి) : గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ(జీపీ) సంఘం జేపీసీ చైర్మన్ మామిడాల నర్సింహులు ఆధ్వర్యంలోని బృందం సోమవారం తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను కలిసి సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ అన్ని సంఘాల కలిసి జేపీసీగా ఏర్పడి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. జేపీసీ ఏర్పాటు పట్ల అన్ని సంఘాల నాయకులను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో జేపీసీ నాయకులు యజ్ఞ నారాయణ, బింగి గణేష్, బాలరాజు, ఆర్.కే.నాయుడు, సాదుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి భారీ చేరికలు

**మారబోయిన రవియాదవ్**



శేరిలింగంపల్లి, జూన్ 30 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని, అహర్నిశలు కష్టపడి పనిచేసిన నాయకులకు తగిన న్యాయం జరగకపోవడంతో, తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ ఖాళీ అవుతున్న విషయం విదితమే,ఈ నేపథ్యంలో తెలంగాణకు బిఆర్ఎస్ పార్టీతోనే భవిష్యత్ ఉందని,కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ ఉన్నత స్థాయిలో నిలుస్తుందని బలంగా నమ్ముతూ, సోమవారం సీనియర్ నాయకులు సాయి నందన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో,గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ సమక్షంలో, పాపి రెడ్డి కాలనీ నుండి దాదాపు 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం తెలిపారు. రవి యాదవ్ మాట్లాడుతూ....

"గత పదేళ్ల కెసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ కార్యకర్తలు తమ నాయకుడు ఎలాంటి అభివృద్ధి చేయడం లేదని వారంతా బిఆర్ఎస్ లో చేరారు. దళిత బంధు, కళ్యాణ్ లక్ష్మి, రుణమాఫీ, కాంగ్రెస్ పార్టీ దొంగ మాటలు చెప్పడం తో తప్ప పని చేయడానికి రాదు అని ఆయన అన్నారు.

నిన్న గచ్చిబౌలి ఔటర్ రింగ్ రోడ్ జంక్షన్ లో నూతనంగా ప్రారంభించిన పిజెఆర్ ఫ్లైఓవర్ మన బిఆర్ఎస్ పార్టీ అయామ్ లోనే 80% పనులు పూర్తి చేసుకున్నాము.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కె ఎన్ రాములు, డాక్టర్ రవి కుమార్, ప్రభాకర్ గౌడ్, స్వామినాథ్, గద్దం శ్రీనివాస్ , కొండకల్ శ్రీనివాస్, వెంకటరెడ్డి, గంగాధర్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, శంకర్, అనిత, పవన్ తదితరులు పాల్గొన్నారు.




## మన దేశ అంతర్గత వ్యవహారాల్లో ట్రంప్ జోక్యం చేసుకుంటే మోడీ

# ఇప్పటివరకు ఎందుకు స్పందించలేదు

**సిబిఐ విచారణ పేరుతో కేసీఆర్ కుటుంబాన్నిసేవ్ చేయాలని కిషన్ రెడ్డి చూస్తుండు**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**




కూకట్ పల్లి, జూన్ 30 (ప్రజా జ్యోతి) : మన దేశ అంతర్గత వ్యవహారాల్లో ట్రంప్ జోక్యం చేసుకుంటే తమ దేశం గురించి నీకేందుకు..? నీకేంసంబంధం .. అని అడగలేదు మోడీ ఇప్పటివరకు ఎందుకు అడగలేదని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. సోమవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా తెలంగాణాలో పర్యటించి అనేకమైన దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారు. ఢిల్లీ కాంగ్రెస్ కు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏటీఎం లాగ మారిందని హోమ్ మంత్రి అమిత్ షా అంటుండు, కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఎటిఎం లాగ మారిందని అమిత్ షా అన్నడు, నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను రేవంత్ రెడ్డి ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా, పీసీసీ అధ్యక్షునిగా అనేక పర్యాయాలు ఇదే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ని ఈ రాష్ట్రంలో అవినీతి పాలనా జరుగుతుందని, రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. కెసిఆర్ కుటుంబం వీరి మీద సిబిఐ ఎంక్వయిరీ వేయ్యండి నేను ఆధారాలు ఇస్తానని ఈ నాటి ముఖ్య మంత్రి, ఆనాటి పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అనేక పర్యాయాలు కిషన్ రెడ్డి కి చెబితే సిబిఐ ఎంక్వయిరీ కాదు కనీసం కేసు కూడా పెట్టలేదు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కు క్యాబినెట్ అప్రూవల్ ఉంది అని సిగ్గు లేకుండా ఈటెల రాజేందర్ అంటుండు. రేవంత్ రెడ్డి 18నెలల పాలనపై సిబిఐ విచారణ చేయాలని కేటిఆర్ అంటుండు. మరి పది ఏండ్లలో తెలంగాణ ను దోచుకుంది మీరు కాదా కేటిఆర్, ఫోన్ ట్యాపింగ్ కాదు సార్%ఇది గులాబీ దొంగల గూడు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, డెవలపర్లు ఎవ్వరినీ వదల్లేదు ఈ గులాబీ ముఠా ట్యాపింగ్ చేసి బ్లాక్‌మెయిల్ చేసి కోట్లు వసూలు చేసిన డీల్ మాఫియా, ఫోన్ ట్యాపింగ్ చేసి వేల కుటుంబాల ఉసురు పోసుకున్న వ్యక్తులు కల్వకుటుంబం. కేంద్ర మంత్రి కిషన్ కిషన్ రెడ్డి, కేటిఆర్ మాట వింటాడు ఫోన్ ట్యాపింగ్ కేసు సిబిఐ కి ఇవ్వాలని కిషన్ రెడ్డి అంటుండు. మరీ కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి పై సిబిఐ విచారణ జరపాలని పీసీసీ అధ్యక్షుడు గా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి అడిగితే కిషన్ రెడ్డి ఎందుకు స్పందించలేదు అని ప్రశ్నించారు. సిబిఐ విచారణ పేరుతో కేసీఆర్ కుటుంబాన్నిసేవ్ చేయాలని కిషన్ రెడ్డి చూస్తుండు. తెలంగాణ లో రాబోయేది మా ప్రభుత్వం అంటుండు అమిత్ షా ఏవిధంగా మీ ప్రభుత్వం వస్తుందో అమిత్ షా చెప్పాలి అని అన్నారు. మన్ కి బాత్ పేరుతో మీరు మాట్లాడుతారు కానీ ప్రజల బాధలు వినరు. 13 ఏండ్లలో దేశంలో బీజేపీ పాలన అప్రకటిత ఎమర్జెన్సీ ని తలపిస్తుంది అన్నారు. దేశంలో ప్రభుత్వ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నాడని ఆరోపించారు. నేడు బీజేపీ అనుసరిస్తున్న విధానాలతో సమాజంలో అసమానతలు పెరిగి పేదలు మరింత పేదలుగాను కార్పొరేట్ శక్తులకు కోట్లాది రూపాయిల్ని బ్లాక్ మనీ వెనకేసుకుంటున్నారు అని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అమ్ముతున్నారు, రాష్ట్రపతి ని రాజకీయాలకు వాడుకుంటున్నారు అని అన్నారు. ఏవిధంగా వికసిత భారత్ అవుతుంది. కార్పొరేట్ సంస్థల్ని అమ్ముకోవడం వికసిత్ భారత్ అవుతుందా? రాజ్యాంగాన్ని చిన్నా భిన్నం చేయడం వికసిత్ భారత్ అవుతుందా? రాహుల్ గాంధీ మీ గుండెల్లో నిద్రపోతడు, రాబోయే రోజుల్లో మీకు గుణపాఠం తప్పదని రాహుల్ గాంధీ 140 కోట్ల ప్రజలకి ప్రతినిధిగా లోక్ సభలో ప్రతి పక్ష నేతగా దేశం పట్ల తపన.. ప్రజల పట్ల ప్రేమ..యువతకు స్ఫూర్తిగా, సత్యం పట్ల నిబద్ధత.. విలువల పట్ల విధేయత.. ప్రజాస్వామ్యం అంటే ఎనలేని నమ్మకం.. సామాన్యుల ఆకాంక్షలకు గొంతుకగా రాజ్యాంగ విలువలకు రక్షణగా..భవిష్యత్తు భారతానికి నాయకుడిగా.. ముందుకు సాగుతున్నారు అని అన్నారు.

## రోడ్డు భద్రతపై పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు

**భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఏసిపి.**



తిరుమలగిరి జూన్ 30 (ప్రజా జ్యోతి) రోడ్డు భద్రతపై ట్రాఫిక్ పోలీసులు చేపడుతున్న సుదీర్ఘ భద్రత చర్యలపై తిరుమలగిరిలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు సోమవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సంయుక్త పోలీస్ కమిషనర్ జోయల్ డేవిస్,ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే,అదనపు డిసిపి సి వేణుగోపాల్ రెడ్డి ల పర్యవేక్షణలో సేఫ్ స్కూల్ ప్రాజెక్టు క్రింద ఎంపికైన పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.6వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,సమాజంలో ట్రాఫిక్ భద్రత అలవాట్లను పెంపొందించడమే లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహించి,విద్యార్థుల నుండి ట్రాఫిక్ సేఫ్టీ వాలంటీర్లను ఎంపిక చేసి,వారికి తగిన శిక్షణ ఇచ్చి 6ప్రత్యేక స్క్వాడ్లుగా విభజించి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించడమే ఈ ప్రాజెక్టు లక్ష్యం అని అన్నారు.వీటిలో వాక్ స్క్వాడ్ బృందానికి పాదచారుల భద్రత,ఫుట్‌పాత్ వినియోగం,జీబ్రా లైన్ క్రాసింగ్ పరిరక్షణ,2 వీలర్ స్క్వాడ్ లో హెల్మెట్ ధరించడం,మైనర్ డ్రైవింగ్ నివారణ,శాంతియుత నడకకు ప్రోత్సాహం,3 వీలర్ స్క్వాడ్ లో ఆటోలలో ఓవర్‌లోడింగ్ నివారణ,డ్రైవర్ లైసెన్స్ పరిశీలన,భద్రతా ప్రమాణాల పాటింపు,4 వీలర్ స్క్వాడ్ లో సీటుబెల్ట్ వినియోగం,కార్ పుల్లింగ్,ట్రాఫిక్ గందరగోళం నివారణ,బస్ స్క్వాడ్ లో బస్సుల్లో క్యూలైన్ ప్రకారం ఎక్కడం,దిగడం,డ్రైవర్ ప్రవర్తనపై మేల్కొలిపే చర్యలు,అవగాహన స్క్వాడ్ లో ట్రాఫిక్ కాంపెయిన్లు,బేసిక్ లైఫ్ సపోర్ట్,ట్రాఫిక్ లైట్ డిసిప్లిన్ శిక్షణ స్క్వాడ్ నిర్మాణంతో పాటు బాహ్య డ్రిల్స్,అంతర్గత శిక్షణలు,ప్రాథమిక ట్రాఫిక్ నియంత్రణలో విద్యార్థులకు పాఠాల ద్వారా తెలియజేయనున్నట్లు తెలిపారు.పాఠశాలల బస్సులు సరైన అనుమతులతో ఉండాలని,మహిళా అటెండెంట్ తప్పనిసరి,అధిక లోడ్ ఉండకూడదని ఏసిపి స్పష్టంగా సూచించారు.ట్రాఫిక్ నియంత్రణపై నిత్యం డ్రోన్ పర్యవేక్షణ,సిసి టీవీలతో పాఠశాలల చుట్టు బలంగా నిఘా చర్యలు అమలు చేయాలని అన్నారు.మైనర్లు వాహనాలు నడిపినట్లయితే కఠిన చర్యలుంటాయని,అవసరమైతే వాహనాల రిజిస్ట్రేషన్ రద్దు వరకు చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.

# సున్నం చెరువులో జరుగుతున్న పనులను పరిశీలించిన



## పిఏసి చైర్మన్ గాంధీ హైడ్రా అధికారులు

**శేరిలింగంపల్లి,జూన్ 30(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ లో గల సున్నం చెరువు లో జరుగుతున్న పనులను హైడ్రా అధికారులతో కలిసి పరిశీలించి, చెరువు ఎఫ్టిఎల్ ,బఫర్ జోన్ సరిహద్దులను నిర్ణయించిన తర్వాత పనులు చేపట్టాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలియచేసారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... సున్నం చెరువు పరిధిలోని ఎఫ్ టి ఎల్,బఫర్ జోన్ ల సరిహద్దులు నిర్ణయించి పనులు ప్రాంభించాలని హైడ్రా అధికారులను కోరుతున్నాను అని,గతంలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల తప్పిదాల వలన చెరువు సరిహద్దులను మార్చడం జరిగినది అని,చెరువు పూర్తి స్థాయి లో సరిహద్దులు నిర్ణయించిన తర్వాతే పనులు చేపట్టాలని, గతంలో తప్పిదాలు చేసి, వాస్తవాలను కప్పి పుచ్చి హైడ్రా అధికారులను తప్పుదోవ పట్టించిన అధికారులను కఠినంగా శిక్షించాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూర దృష్టితో హైడ్రా ను ఏర్పాటు చేసి చెరువులు మరియు నాలలను కబ్జాల నుండి రక్షించడానికి ఏర్పాటు చేశారు అని, కానీ హైడ్రా అధికారులను తప్పుదోవ పట్టించిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను శిక్షించాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. రెవెన్యూ ,ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో సున్నం చెరువు కబ్జాకు గురి అవుతుంది అని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో పార్లమెంట్ సభ్యుని గా,ప్రతిపక్ష నేత గా ఉన్న సమయంలో చెరువు ను సందర్శించి, చెరువు కబ్జాల నుండి కాపాడాలని కఠిన చర్యలు తీసుకోవాలని కోరగా నేటి వరకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అని,భూకబ్జాదారులు పెట్రేగిపోతున్నారు అని . కావున భూ కబ్జాదారుల పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను. చెరువు ను పరిరక్షించాలని,చెరువులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని,కబ్జాలకు పాల్పడుతున్న ఎంతటి వారైన ఉపేక్షించే ప్రసక్తే లేదు అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.

సున్నం చెరువు ఎఫ్టీఎల్ పరిదిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చి వేయాలి.. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ సీఈ, సైబరాబాద్ సీపీ లకు లెటర్ రాశానని పిఏసి చైర్మన్ గాంధీ అన్నారు. చెరువును గతంలో మట్టి తో పూడ్చినప్పుడు అప్పటి ఎమ్మార్వో ,అధికారులు అందరూ కలిసి పూడ్చిన మట్టిని జెసిబి ల సహాయం తో తీసివేసి చెరువును పరిరక్షించామని,ఎన్నికల సమయంలో ఇదే అదునుగా భావించి కబ్జాదారుల ప్రహరి గోడలు ,చెట్లు పెంచడం ,నిర్మాణం పనులు చెప్పటి చెరువును కబ్జా చేయడం జరిగినది అని, అప్పట్లో రోడ్డు వేయడానికి ఇరిగేషన్ అధికారులు అనుమతి ఇవ్వలేదు కానీ ఇపుడు ఏకంగా చేరువునే పూడ్చివేయడానికి అనుమతి ఎలా ఇచ్చారు అని అధికారులను అడుగుతున్నాను అని పిఏసి చైర్మన్ గాంధీ పేర్కొన్నారు. చెరువులను కాపాడాల్సిన వారే బక్షిస్తే ఎట్లా అని, చెరువులు కాల్వలు,నాళాలు పూడ్చుకుంటు పోతే భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తుతుంది అని ,ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిన వారిమి అవుతామని,బాధ్యతతో చెరువులను సంరక్షించాలి అని,ఇది మన అందరి బాధ్యత అని ,ఫెన్సింగ్ ఉన్న,హద్దులను తొలగించి యథేచ్ఛగా చేరువు ను మట్టి తో నింపి కబ్జాకు పాల్పడినరు అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఇకనైనా అధికారులు మేల్కొని అక్రమ కట్టడాలు కూల్చివేసి పాత ఫెన్సింగ్ ప్రకారం చెరువును యథాస్థితికి తీసుకురావాలని చెరువును పూర్తి స్థాయిలో పునరుద్ధరించి చెరువు చుట్టూ ఫెన్సిగ్ వేసి చెరువు మళ్ళీ కబ్జాకు గురి కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని పిఏసి చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు.

# విద్యార్థుల్లో దేశసేవ పట్ల గౌరవాన్ని, పౌర జ్ఞానాన్ని పెంపొందిస్తుంది

## రాజేంద్రనగర్ ఇంటలిజెన్స్ డిఎస్పి శ్రీధర్ రెడ్డి

## బండ్లగూడ నుండి కిస్మత్పూర్ వరకు ఆపరేషన్ సిందూర్ విజయ యాత్ర ర్యాలీ




**రాజేంద్రనగర్, జూన్ 30 (ప్రజా జ్యోతి)** విద్యార్థుల్లో దేశసేవ పట్ల గౌరవాన్ని పౌర జ్ఞానాన్ని పెంపొందిస్తుందని రాజేంద్రనగర్ ఇంటలిజెన్స్ డిఎస్పి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. బండ్లగూడలోని శ్రీ విద్యారణ్య ఇంటర్నేషనల్ పాఠశాల ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ విజయయాత్ర ర్యాలీని సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ నుండి కిస్మత్పూర్ వరకు నిర్వహించిన ర్యాలీకి ముఖ్యఅతిథిగా హాజరైన రాజేంద్రనగర్ ఇంటలిజెన్స్ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే దేశ సమైక్యత, దేశం పట్ల అంకిత భావం దేశభక్తికి సంబంధించిన విషయాలు నేర్పాలన్నారు. దేశ సేవ పట్ల గౌరవాన్నిపౌర జ్ఞానాన్ని పెంపొందిస్తుంది అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్ భాస్కరభట్ల మాట్లాడుతూ ఈ ర్యాలీ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు ధైర్యం సామాజిక చైతన్య వంటి విలువలను పెంపొందించేందుకు దోహదపడు తుందన్నారు. భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతున్న మా విద్యార్థులపై మాకు గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు వెంకటస్వామి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని

### టి యు ఎఫ్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శాంతియుత దీక్షలు.

### ఉద్యమకారులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

### తెలంగాణ ఉద్యమకారుడు దేశమొల్ల ఆంజనేయులు.



**మొయినాబాద్:జూన్ 30 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే తెలంగాణ ఉద్యమకారులను ఆదుకుంటామని హామీ ఇచ్చి అధికారంలోనికి వచ్చిన తరువాత హామీని తుంగలో తొక్కడం చాలా బాధాకర మని తెలంగాణ ఉద్యమకారులు దేశమొల్ల ఆంజనేయులు, అన్నారు. సోమవారం శంకపల్లి, మొయినాబాద్ ,శాంతియుత దీక్షలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తా మని హామీ ఇవ్వడంతో పాటు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టారని చెప్పారు. అధికారం లోనికి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా ఉద్యమ కారుకులకు ఇచ్చిన హామీని అమలు చేయక పోవడం ఉద్యమకారులను అవమానపర్చడ మేనని పేర్కొన్నారు. స్థలం వస్తుందనే ఆశతో తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి అధికారంలోకి తీసుకువచ్చామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఇండ్ల స్థలాలు ఇవ్వకపోతే ఉద్యమకారుల సత్తా ఏమిటో ప్రభుత్వానికి చూపిస్తామని, మరో ఉద్యమానికి తెరలేపుతా మని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ,మొయినాబాబ్ మండల, మహిపాల్ , రమేష్, ముకుంద రెడ్డి, రాజేందర్, శంకర్పల్లి మండల అధ్యక్షుడు అశోక్, పద్మ, ప్రతాపరెడ్డి, పండిత్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు,

## విద్యార్థులను ప్రోత్సహించేందుకే రాత పుస్తకాలు

### పుస్తకాలు పంపిణీ చేసిన ముస్కు యాదగిరి

### ప్రాథమికోన్నత పాఠశాలలో రాత పుస్తకాల పంపిణీ



**యాచారం, జూన్ 30 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ బడుల్లో పేద విద్యార్థులను మరింత ప్రోత్సహించేందుకే రాత పుస్తకాలు పంపిణీ చేసినట్లు యువజన సంఘం నాయకులు మస్కు యాదగిరి అన్నారు. సోమవారం తమ్మలోనిగూడ ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన ముస్కు యాదగిరి ఆధ్వర్యంలో తన సొంత ఖర్చులతో 80 మంది విద్యార్థులకు టీచర్లతో కలసి రాత పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం హెచ్ఎం బాలకృష్ణ మాట్లాడారు. ప్రభుత్వ బడుల్లో పేద విద్యార్థులు విద్యాభివృద్ధిలో తోడ్పాటు అందించేందుకు యువజన సంఘాలు, స్వచ్ఛంద సంఘాలు ముందుకు రావాలని కోరారు. విద్యార్థుల అభ్యున్నతిని కోరి రాత పుస్తకాల పంపిణీకై యాదగిరి ముందుకు రావడం ప్రశంసనీయం అభినందనీయం అన్నారు. యాదగిరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో టీచర్లు, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఏఏపీసి సభ్యులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.